"సుభద్రా! అమ్మాయిని రెడీ చేయడం పూర్తయిందా! అవతల పెళ్లిచూపులకు వచ్చే వేళైంది" శోభ నాన్నగారు కేక వేశారు.

"ఆఁ...! పూర్తవుతోం దండీ..."

అప్పటికే గాజులు, దుద్దులు, అన్నిరకాల ఆభరణాలు అలంకరించడం పూర్త య్యింది. నుదుటన బొట్టు పెట్టే ముందు



ఎదలోతుల్లోంచి తన్నుకొస్తున్న కన్నీటి ప్రవాహాన్ని అదుపుచేసుకోలేక తన గది లోకి పరుగెత్తింది శోభ. మోకాళ్లమధ్య తల పెట్టుకుని కళ్లుమూసుకుంది. కన్నీళ్లు ఏరులా సాగుతుంటే..., మదినిండ స్థిరపడ్డ గతస్మృతులు బహిర్గతం కాసాగాయి...

"ఏయ్ సుభాష్ నేనెలా ఉన్నాను."

"బంగారు బొమ్మకు రత్నాలు తొడిగి నట్లు" అని మనసులో అనుకున్నాడు."నీ మొహ్హంలా..." ఒత్తిపలుకుతూ బయటకు అన్నాడు.

కాల్చిన ఎర్రని ఇనుపక డ్డీలా మారింది శోభ ముఖం.

"ఆఁ..., ఇప్పుడు...ఇప్పుడు ముద్దొస్తున్నావు. ఆ ముఖమెంత ఎరుపో..., చూడము చ్చటేస్తుంది." వర్ణించ సాగాడు.

# శోభాకళ్యాణం

— కళ్యాణం శ్రీనివాస్

గమనించింది శోభ తల్లి సుభద్ర. కళ్ల నుంచి పొంగుతున్న కన్నీళ్లను!

"తప్పదమ్మా! మీ నాన్నగారి గురించి తెలుసుగదా! ఆయనకు నలుగురిలో గుర్తింపు కావాలి. పరువుకోసం ఆయనకు నచ్చిన సంబంధంతోనే నీ పెళ్లి జరగాలి. ఈ జన్మకు సర్దుకోమ్మా...!" సుభద్ర సర్దిచె బుతోంది.

"మనసుకు ఇష్టంలేని పెళ్లి ఎలా చేస్తారు! నా మనసే నా దగ్గర లేనపుడు వచ్చినవాళ్లు ఏం చూస్తారు? నా శరీరాన్నే గదా! వాళ్లకైనా..., వీళ్లకైనా... మనసు అవ సరం లేదు. ఇష్టాయిష్టాల ప్రస్తావన లేదు. శరీరం కావాలి. ఎత్తు, ఒంపుసొంపులు... ముఖంలో లక్ష్మీదేవికళ ఉట్టిపడాలి. ఇంట్లో ఉత్సవ విగ్రహంలా పడుండాలి. తనకు స్వేచ్ఛలేదు. తన జీవితభాగస్వామిని ఎంచుకునేందుకు తమ అనర్హురాలు. ఇత రులపై ఆధారపడాలి. కన్నవాళ్లే ఈ రక మైన సంబంధాలకు ప్రాధాన్యమిస్తే..., కట్టు కున్నవాడితో సంతోషంగా ఉండడమెలా సాధ్యం? అందుకే అనేక కుటుంబాల్లో అసంతృప్తి...," ఇలా శోభ మనసు ఘోషి స్తుంటే మౌనం తనకు మరో అభరణం అయ్యింది.

పెళ్లికొడుకు రాలేదు. అతని అమ్మా, నాన్నలు చూశారు. మెచ్చారు. పెళ్లి నిశ్చ యం చేసుకున్నారు. కట్నకానుకల ప్రస్తా వన రాలేదు. తంతు పూర్తయ్యింది.

"అబద్ధం- నా వైపు చూడనిదే ఎలా చెప్పగలుగుతున్నావు?" ప్రశ్నించింది.

"నా మాటల ప్రభావం నీపై ఎలా ఉంటుందో నాకు తెలియదా?"

"తన మాటకు నాలో ఫీలింగ్స్ ఎలా మారుతాయో తెలుసంటున్నాడంటే నా మనసును అర్థం చేసుకున్నట్లే గదా...!" శోభ తన మనసులో మురిసిపోయింది.

"జోకులొద్దుగాని, ఎలా ఉన్నానో చెప్పు" రెట్టించింది.

"పదహారేళ్ల వడుచు పెళ్లిచూపులకు ముస్తాబైనట్టు... బ్రహ్మదేవుడు కుళ్లుకుని తానే పెళ్లిచూపులకొచ్చేంత అందంగా..." ఇదీ మనసులోనే అనుకున్నాడు.

"సీరియస్‌గా చెప్తున్నాను...ఛండా

లంగా ఉన్నావు!" బయటకు అన్నాడు.
"అయితే నేనే డ్రస్సులో బాగుంటాను?"
"ఆ చీర విప్పేసి, స్కిన్‌వైట్ జీన్స్ ప్యాంట్, ఓ జానెడు టీషర్టు వేస్కో.... అప్పుడు చూస్కో నీ అందం అదురుద్ది" చిరుకోపంతో అన్నాడు.



క్లాస్ టైం కావడంతో క్యాంటీన్ నుంచి క్లాసుల్లోకి వెళ్లిపోయారు.
ఇద్దరూ ఒక యానిమేషన్ అకాడమిలో ట్రెయినింగ్ తీసుకుంటున్నారు. మొదట ఏర్పడ్డ పరిచయంతో సన్నిహితం కావడంతోపాటు ఒకరిపై ఒకరికి స్నేహపూర్వక అధికారాన్ని, హక్కును పెంచింది.
ఆ మరుసటిరోజు అకాడమిలో-
"హలో...సుభాష్"
"హాయ్...శోభ"
స్కైబ్లూ జీన్స్‌ప్యాంట్, వైట్ టీ షర్టు, నడుం భాగం కొంత అందాన్ని ఆరబోస్తుంటే...
"ఈరోజేదైనా విశేషమా?" అని ప్రశ్నించాడు.
"ఈ డ్రస్సులో బాగున్నానా?" ఎదురు ప్రశ్నించింది.
"క్లాస్ టైమైంది పద...పద..."
"ముందు నేనెలా ఉన్నానో చెప్పు"
"ఈ రోజు సాయంత్రం మీ ఇంటికి వస్తాను. అక్కడ చెప్తాను" చర్చ సాగతీయడం ఇష్టంలేక అలా అన్నాడు.
సాయంత్రం ఇంటికి రాగానే...
"ఇదిగో టవల్. బాత్‌రూంలో సోప్, వాటర్ రెడీ. ముందుకాస్త ఫ్రెష్ అయిరా!" ఆదేశించినట్లు చెప్పింది శోభ.
సుభాష్ బాత్‌రూం నుంచి బయటకు వచ్చి సోఫాలో కూర్చోగానే కాఫీకప్పును అందిస్తూ...
"నా అందానికి సర్టిఫికేట్ ఇస్తానన్నావు గదా..."
"నీ అందానికి సర్టిఫికేట్ ఇవ్వడం నా వల్లకాదు"
"మరింకేం సాధ్యం అవుద్ది. ముద్దపప్పు తినడమా?" వెక్కిరించింది.
"కాదు..., నీ అంతర్మథనం మాత్రం చెప్పగలను."
ఊహలు పెరిగేకొద్దీ మనసు అదుపు తప్పుతుందని... ఆ ఊహలకు నిజజీవితంలో ఒక రూపం ఏర్పడకపోతే భరించలేని వేదనను అనుభవించాల్సి ఉంటుందని సుభాష్‌కు తెలుసు. అందుకే నేరుగా విషయాన్ని తానే స్పష్టం చేయాలని నిశ్చయించుకున్నాడు.
"ఓహో...! అలాగా మానసలోక అధిపతీ!, ఈ అందాలబొమ్మ అంతర్యం ఏమిటో విన్నవించండి ప్రభూ...! అంటూ నడుం భాగాన్ని ఇరువైపుల ఊపింది నవ్వుతూ...
ఆ కదలికల్లో చిక్కుకున్న చూపును బలవంతంగా స్వాధీనం చేసుకున్నాక-
"నేను ఓరోజు నీకు చెప్పకుండా ఊరెళ్లినప్పుడు నువ్వు దుఃఖాన్ని ఆపుకోలేకపోయినపుడు నామీద నువ్వు పెంచుకున్న అభిమానం, అనురాగం అర్థమైంది. ప్రతి విషయంలో నా ప్రమేయాన్ని కోరుకోవడం నీ మనసు గురించి తెలియజేసింది. నేనుచేసే ప్రతి పనిలో కల్పించుకుని మంచి, చెడులు చర్చించి సూచనలు, సలహాలు ఇచ్చేతీరు నీవు నన్నెలా కోరుకుంటున్నావో తేటతెల్లం చేసింది. మనసాగక ప్రసరించిన నీ చూపులు తీక్షణంగా నా హృదయంలో చొరబడినప్పుడు నీ దరఖాస్తు దేనికో అర్థమైంది..., కాని నేను నిరుద్యోగిని. మీ అమ్మా, నాన్నలు నీకు ఒక మంచి స్నేహితునిగా నన్ను అంగీకరిస్తారేమో కాని, నీ జీవితభాగస్వామిగా ఒప్పుకోరు. కాబట్టి..."
"వద్దు... ఇంకేం చెప్పొద్దు" శోభకు దుఃఖం ఆగడంలేదు. కాస్సేపాగిన తర్వాత...
"నెలరోజుల్లో కోర్సు పూర్తవుతుంది గదా! ఇంటికి వెళ్లినవెంటనే ఇంట్లో మన విషయం ప్రస్తావిస్తాను. ఆ తర్వాత ఉత్తరం రాస్తాను" అని చెప్పి శోభను సముదాయించాడు.
కోర్సు పూర్తిచేసుకుని వెళ్లిన సుభాష్ ఒకేఒక ఉత్తరం రాశాడు. అందులో...
"ఉన్నతమైన ప్రేమ మనిషి జీవితాన్ని వికసింపజేస్తుంది. స్వేచ్ఛ దాని పరిధిని విస్తరింపజేస్తుంది. అయితే ప్రేమలోని గొప్పదనం గురించి, ప్రేమించడం గురించి నీకు తెలుసు. ఈప్రేమను పొందాలంటే అందుకు స్వేచ్ఛ కావాలి. ఈ స్వేచ్ఛ మనకు లేదు. కొన్ని సామాజిక పరిస్థితులు కూడా అనుకూలించాలి. అలాగని ప్రేమించకుండా ఉండలేము. సృష్టిధర్మం ప్రకారం ఒకరిపై ఒకరికి ఏర్పడే పవిత్రబంధానికి పరిపుష్టి ఈ ప్రేమ. కాబట్టే ప్రేమించినా, ప్రేమించబడినా ఎవరిదీ తప్పు కాదు. మనసులను అర్థంచేసుకోలేని మనుషులది తప్పు. అయినా మన విషయం మా ఇంట్లో ప్రస్తావిస్తే..., నిరుద్యోగిగా పెళ్లిచేసుకుని ఎలా బతుకుతావని అడిగారు. దానికి సమాధానం నా దగ్గర లేదు."
ఈ రకంగా పూర్తిచేసిన ఉత్తరం సంవత్సరం క్రితం అందింది. ఆ తర్వాత కలువలేదు. మరో ఉత్తరమూ లేదు.
"పిన్నీ...! అమ్మ ఈ ఫోటో నీకిమ్మని పంపింది" ఐదేళ్ల వయసున్న అక్కకూతురు అనగానే ఈ లోకంలోకి వచ్చింది శోభ.
"ఆ డ్రెస్సింగ్ టేబుల్‌మీద పెట్టు" అంటూ బెడ్‌మీద నడుం వాల్చింది.
ఎదురుగా ఉన్న అద్దంలో పెళ్లికొడుకు ఫోటో ప్రతిబింబం కనిపిస్తోంది. వెంటనే ఒక్క ఉదుటన లేచి ఫోటోనుఅందుకుంది.అంతే,శోభ ముఖంలో వెన్నెల విరబూసింది. నవ్వుతూ ఉన్న ఫోటో-ఆటపట్టించి నవ్వుతున్నట్లు అనిపించింది శోభకు. ఆ సంతోషంలో ఫోటోను గుండెకు హత్తుకుంది. అప్పటివరకు కమ్ముకున్న కారుమబ్బులు క్షణంలో మటుమాయమయ్యాయి. మరో రెండు కన్నీటిబొట్లు స్వేచ్ఛగా రాలిపడ్డాయి.
ఆ తర్వాత-
పెళ్లైంది. శోభనం రోజున-
"నిన్ను పెళ్లి చేసుకోవడం కోసం ఎంతో కష్టపడి యానిమేటర్‌గా ఉద్యోగం సంపాదించాను. నీవు నన్నిష్టపడకపోతే నేనింత పట్టుదలగా బొమ్మలు ప్రాక్టీసు చేసేవాడిని కాదేమో! సంవత్సరం పట్టింది. నీకెవరితోనైనా పెళ్లవుతుందేమోననే పట్టుదలను రెట్టింపు చేసుకునేవాడిని. విషయాన్నంతా మరోసారి మా అమ్మా, నాన్నలకు వివరించి నేనే పంపాను" అంటూ సుభాష్ చెప్తూ పోతూనే...తొలిముద్దు పెట్టాడు. ●